మరో మూడ్రోజులు అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 9 : మరో మూడు రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లకు వర్షం జాగ్రత్తలపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో తహసీల్దార్లు, పోలీస్, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులను సమన్వయం చేసుకుంటూ పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. గతంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టులు, కాజ్‌వేలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వరద ఉధృతిని బట్టి పంచాయతీ ట్రాక్టర్లను అడ్డుగా పెట్టి రాకపోకలను నిషేధించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఉండేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.

రాకాశితండాలో పారిశుధ్య పనులు చేపట్టాలి

రాకాశితండాలో పరిస్థితులను తెలుసుకుంటున్న జడ్పీ సీఈవో దీక్షత రైనా

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9: మండలంలోని రాకాశితండాలో విస్తృతంగా పారిశుధ్య పనులు చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని జడ్పీ సీఈవో దీక్షత రైనా సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆమె రాకాశితండాను సందర్శించి అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జల్లేపల్లి హైస్కూల్లో రాకాశితండా బాధితుల పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. బాధితులకు భోజన ఏర్పాట్లలో సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీలార్, ఎంపీవో సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనుష తదితరులు పాల్గొన్నారు.

గంగారం తండాలో అశ్వనీ, మోతీలాల్ సంస్మరణ సభ

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

కారేపల్లి, సెప్టెంబర్ 9: వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతిచెందిన యువ సైంటిస్ట్ నూనావత్ అశ్వని, ఆమె తండ్రి మోతీలాల్ సంస్మరణ సభ సోమవారం గంగారంతండాలో జరిగింది. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ మదన్‌లాల్, బానోత్ చంద్రావతి, లావుడ్యా రాములునాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఇరువురి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న తహసీల్దార్

సత్తుపల్లి, సెప్టెంబర్ 9: వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ యోగేశ్వరరావు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాలకు ప్రజలు వాగులు, వంకలకు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బేతుపల్లి చెరువు, పట్టణంలోని తామలచెరువు వద్ద నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎంపీడీవో నాగేశ్వరరావు, సీఐ కిరణ్, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు, ఎంపీవో కృష్ణ, విద్యుత్ ఏఈ శ్రీధర్ ఉన్నారు.

ల్యాప్‌టాప్ కొనుగోలుకు ఆర్థిక సహాయం

ల్యాప్‌టాప్ కొనుగోలుకు ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

వైరాటౌన్, సెప్టెంబర్ 9: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో యార్లగడ్డ సాయి కౌశిక్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా వైరాకి చెందిన బీటెక్ ఫర్ట్ ఇయర్ చదువుతున్న వై.ప్రీతికి లయన్ యార్లగడ్డ సాయి కౌషిక్, లగడపాటి ప్రభాకర్‌రావు ఆర్థిక సహాయంతో ల్యాప్‌టాప్ కొనుక్కునేందుకు ఆర్థిక సాయం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K
Ph: 9640258899/9640468899.
NT-331762
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కుట్టుమిషన్ వితరణ

వైరాటౌన్, సెప్టెంబర్ 9: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో లయన్ జాలా పుల్లారావు పుట్టినరోజు సందర్భంగా వైరా ద్వారకా నగర్‌కు చెందిన మూడుముంతల శిరీషకు కుట్టుమిషన్ అందజేశారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్యామ్‌బాబు, ప్రభాకర్‌రావు, వుండ్రు వరలక్ష్మి, కిషన్, వుయ్యూరు రామకృష్ణ, మహాలక్ష్మి, అనిల్, గోపి, వెంకటేష్ పాల్గొన్నారు.

పంట నష్టంపై సర్వే..

వైరారూరల్: ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. పంట దెబ్బతిన్న వివరాలను సేకరించడంతో పాటు 33 శాతం పైగా నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి పరిహారం కోసం నివేదికను ప్రభుత్వానికి నివేదిస్తామని ఏవో మయాన్ మంజుఖాన్ తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వర్షం మిగిల్చిన విషాదం

- తీవ్రంగా నష్టపోయామంటూ అన్నదాతల గగ్గోలు
- నష్టపరిహారం ఇప్పించాలంటూ వేడుకోలు

పంటను చూపుతున్న గిరిజన రైతు

కొణిజర్ల, సెప్టెంబర్ 9: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతాంగానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట కాపు దశలో ఉండగా వరుసగా కురుస్తున్న వర్షాలతో తీవ్రంగా నష్టపోయారు. మండల వ్యాప్తంగా సుమారు 14,500 ఎకరాల్లో సాగు చేసిన పత్తిపంట ప్రస్తుతం మంచి కాపు దశలో ఉంది. వర్షాలతో పాటు, ఈదురుగాలులు తోడు కావడంతో పంట నేలమట్టమైంది. పత్తి చెట్టుకు కాసిన పూతలు, మొగ్గలు పూర్తిగా నేలమట్టం కావడంతో పత్తి రైతు కంట కన్నీరు మిగులుతుంది. కనీసం సర్కారు నుంచి అయినా సాయం అందుతుందనే ఆశించిన రైతాంగానికి సర్కారు విధించిన నిబంధనలు నష్టపరిహారానికి కొర్రీలుగా మారాయి. రైతాంగం సాగు చేసిన పంటలో 33 శాతానికి పైబడిన నష్టం జరిగితేనే నష్టపరిహారం వర్తిస్తుందని నిబంధన విధించడంతో సర్వే తీరుపై రైతాంగానికి ఆశలు అడియాశలవుతున్నాయి. పత్తిలో గూడ పూర్తిగా రాలిపోవడంతో దిగుబడి ఆశలు గల్లంతయ్యాయి. సర్కారు కేవలం 33 శాతానికి పైబడి పంట నేలమట్టం కావడం కానీ, పూర్తిగా నష్టం జరిగితేనే పరిహారం అందుతుందని అధికారులు తెలపడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. మండలంలో సింగరాయపాలెం, మేకాలకుంట, గుబ్బగుర్తి, పల్లిపాడు, గుండ్రాతిమడుగు, దిద్దుపూడి, పెద్దగోపతి, బస్వాపురం, తుమ్మలపల్లి, తనికెళ్ల, గద్దలగూడెం, తదితర గ్రామాల్లో పత్తి పంటకు తీవ్రనష్టం వాటిల్లింది.

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ఖమ్మం : వరద బాధితుల కోసం కార్పొరేటర్ శ్వేత అందజేసిన బియ్యం

ఖమ్మం, సెప్టెంబర్ 9 : ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం కలెక్టర్ పిలుపుమేరకు 'నా ఖమ్మం కోసం నేను' కార్యక్రమంలో భాగంగా ఖమ్మం 58వ డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత 10 క్వింటాళ్ల బియ్యం విరాళంగా అందజేశారు. శ్వేత తండ్రి శ్రీనివాస్ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ పాల్గొన్నారు.

ట్రస్ట్ తరపున రూ.10 లక్షల సాయం

ఖమ్మం, సెప్టెంబర్ 9 : ఖమ్మంలో మున్నేరు వరద బాధితులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇరువండి గ్రామానికి చెందిన తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.10 లక్షలు విరాళం అందజేయనున్నట్లు నిర్వాహకులు జయశేఖర్ తాళ్లూరి, రాజశేఖర్ తాళ్లూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం ఎన్నారై ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని జయశేఖర్ పేర్కొన్నారు.

స్వచ్ఛంద సంస్థల వితరణ..

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని ఆయా కాలనీలకు చెందిన వరద బాధితులకు వివిధ సంస్థల బాధ్యులు సోమవారం నిత్యవసర సరుకులు అందజేశారు. మండలంలోని కల్వరీ టెంపుల్ నాయుడుపేట ఆధ్వర్యంలో డాక్టర పీ సతీష్‌కుమార్, పాస్టర్లు మండలంలోని ఆయా ముంపు ప్రాంతాల్లో, పీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప బాధితులకు ఫౌండేషన్ చైర్మన్ 32 బ్లాకులలోని కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు శ్రీనివాస్ కాశీ, సుధాకర్, సురేష్, కల్యాణి, శ్రీను,, ఆకాశ్, లారెన్స్ పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్: నిత్యావసర సరుకులను అందజేస్తున్న కల్వరి టెంపుల్ నిర్వాహకులు

నిత్యవసరాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 9: మున్నేరు వరద బాధితులకు సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డితో కలిసి ఆయన జలగంనగర్ కాలనీ వాసులకు సరుకులను అందజేశారు. నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథరెడ్డి పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

పెనుబల్లి, సెప్టెంబర్ 9: ఖమ్మం వరద బాధితుల సహాయార్థం సీఐటీయూ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నెల 11న జరిగే కార్మికుల నిత్యావసర వస్తువుల పంపిణీలో భాగస్వామ్యం చేస్తామని నాయకులు తెలిపారు.

పునరావాసులకు పండ్లు పంపిణీ

పెనుబల్లి, సెప్టెంబర్ 9: మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టేకులపల్లి యూపీఎస్ పాఠశాల వద్ద పునరావాస కేంద్రాన్ని డీవైడీఎంహెచ్‌వో డాక్టర్ సీతారామ్ సందర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఫ్రూట్స్ అందజేశారు. బీ.నాగేశ్వరరావు, బషీరుద్దీన్, సృజన, మంగతాయారు, ఆశాలు పాల్గొన్నారు.

రాకాశితండా బాధితులకు దుప్పట్లు పంపిణీ

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9: మండలంలోని రాకాశితండా వరద బాధితులకు ఏదులాపురం రితిక్ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఎన్నారైలు హరినాథ్, సందీప్, మురళీదర్, సౌమ్య, మోహన్‌ప్రసాద్ సోమవారం దుప్పట్లు, వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిండిప్రోలు మాజీ ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, మహేష్, ఎంపీడీవో సీలార్, ఎంపీవో సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు అజ్మీర బాలాజీ, అనుషా పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం : బాధితులకు దుప్పట్లు అందజేస్తున్న దాతలు

బాధితులకు ఇబ్బందులు కలగొద్దు..

వేంసూరు, సెప్టెంబర్ 9: వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎర్రగుంటపాడు యానాదుల కాలనీవాసులను వేంసూరు ఎస్సీ వసతి గృహంలో, కందుకూరు మోడల్ బీసీ కాలనీ, బాలికల వసతి గృహంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పునరావాస కేంద్రాలను కల్లూరు ఆర్డీవో రాజేందర్‌గౌడ్ సోమవారం పరిశీలించి బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ఎంఏ.రాజు, ఆర్ఐ చిరంజీవి, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రంజిత్‌కుమార్, కార్యదర్శులు దివ్య, రమేశ్, సునీత పాల్గొన్నారు.

నేను సైతం..

వేంసూరు, సెప్టెంబర్ 9: వరద బాధితుల సహాయార్థం కోసం మండల పరిషత్ కార్యాలయంలో నిధిని ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు సోమవారం తనవంతుగా నగదు వేశారు. ప్రతిఒక్కరూ ఈ సహాయ నిధికి తమవంతుగా తోడ్పాటు అందించాలని కోరారు.

విరాళాల సేకరణ

వైరారూరల్: మండలంలోని దాచాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన భక్తాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు.

వేంసూరులో పునరావాస కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

పెనుబల్లి : పునరావాసులకు పండ్లు పంపిణీ

వేంసూరు : వరద బాధితుల సహాయార్థం నగదు అందజేస్తున్న మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు

విశ్వశాంతిలో తెలంగాణ భాషా దినోత్సవం

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 9: స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలంగాణ భాష, యాజ ప్రాముఖ్యత, తెలంగాణ భాషకు కాళోజీ ఇచ్చిన ప్రాధాన్యతను తెలిపారు. సత్యనారాయణ, ఆర్.వీ.రమణమూర్తి, మణి పాల్గొన్నారు.

తనికెళ్లలో తెలంగాణ భాషా దినోత్సవం

కొణిజర్ల, సెప్టెంబర్ 9: మండల పరిధిలోని తనికెళ్లలోని తెలంగాణ గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో సోమవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

మధిర, సెప్టెంబర్ 9: తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సోమవారం మధిర బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాషను యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ప్రజాకవి కాళోజీ ఎలుగెత్తి చాటారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, భువనగిరి నారాయణ రావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, కోటేశ్వరరావు, చక్రధర్, జీ.కృష్ణ, పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్ : విశ్వశాంతిలో విద్యార్థులకు బహుమతులు అందజేసిన అధ్యాపకులు

వేంసూరు : కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న అధికారులు

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

వైరారూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్‌లో తెలంగాణ కవి కాళోజీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆనంతరం కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కోయచలక -కోటపాడు రోడ్డుకు మళ్లీ గండి

కోయచలక-కోటపాడు రోడ్డుకు మరోమారు గండి

రఘునాథపాలెం, సెప్టెంబర్ 9 : మండల పరిధిలోని కోయచలక– కోటపాడు రోడ్డుకు మరోసారి భారీ గండి పడింది. భారీ వర్షాలకు ఇటీవల కోయచలక–కోటపాడు రోడ్డుకు గండిపడిన విషయం తెలిసిందే. దీంతో రాకపోకలు నిలిచిపోవడంతో అధికారులు గుత్తేదారు సాయంతో గండి పూడ్చి వేత పనులు చేపట్టారు. అయితే వరద నీరు వెళ్లేందుకు నాలుగు వరసలుగా పైపులు వేయాలని కోయచలక మాజీ సర్పంచ్ మాదంశెట్టి హరిప్రసాద్ సూచించారు. కానీ అధికారులు రెండు వరుసలుగా పైపులు వేసి చేతులు దులుపుకున్నారు. దీంతో గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుకు మరోమారు గండిపడి మొత్తం కొట్టుకుపోయింది. దీంతో మళ్లీ రాకపోకలు నిలిచిపోయాయి. కోటపాడు, చిమ్మపుడి, పాపటపల్లి, ఎన్‌వీ బంజరతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గండి పూడ్చే విషయంలో అధికారుల అరకొర పనులపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జర్నలిస్టు సమ్మయ్యకు నివాళి

ఖమ్మం, సెప్టెంబర్ 9 : ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు అబ్బగాని సమ్మయ్య(48) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు అమరగాని వెంకటేశ్వర్లు సమ్మయ్య నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమ్మయ్య కుటుంబ సభ్యులకు జర్నలిస్టు సంఘం తరపున రూ.12 వేలను ఆదినారాయణ అందజేశారు. జర్నలిస్టులు రమేశ్‌బాబు, రాంబాబు, గోపి, కోటేశ్వరరావు, జీవన్‌రెడ్డి, చక్రవర్తి, సత్యనారాయణ, జగదీష్, ఇతర సంఘాల నాయకులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారు కావాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

జూనియర్ కళాశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

వైరాటౌన్, సెప్టెంబర్ 9: విద్యార్థులు మంచిగా చదువుకొని ఉత్తమ పౌరులుగా తయారు కావాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైరా చెరువు సందర్శనకు వచ్చిన కలెక్టర్ అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అభ్యర్థన మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను పరిశీలించారు. కళాశాల గ్రౌండ్‌లో ఉన్న వరద నీటిని పరిశీలించి నీటిని వెంటనే బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం కళాశాల సమస్యలను కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నవీన్, జ్యోతి కలెక్టర్‌కు వివరించగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఖమ్మంలో మేయర్ పర్యటన

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న మేయర్

ఖమ్మం, సెప్టెంబర్ 9 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16, 47వ డివిజన్‌ల్లో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మున్నేరు వాగు పరివాహక ప్రాంతాలు, వంతెన వద్ద వరద తీవ్రతను సోమవారం పరిశీలించారు. వరద బాధితులకు సహాయ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ సంపత్ కుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి నీరజ, డాక్టర్లు రవి, గోపి, దేవిశ్రీ పాల్గొన్నారు.

వర్షాలతో పత్తికి తీవ్రనష్టం

పెనుబల్లి, సెప్టెంబర్ 9: నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పత్తి పంటకు తీరని నష్టం వాటిల్లింది. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పూర్తిస్థాయిలో కొట్టుకుపోయిందని, తమను ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

12న స్పాట్ కౌన్సిలింగ్

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 9 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 12వ తేదీన ఖమ్మంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు జోనల్ అధికారి స్వరూపరాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబాద్ జిల్లాలోని గురుకులాల్లో 5 నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు కౌన్సిలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 9 : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు నాల్గో విడత ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

లకారం చెరువు కాలువపై అక్రమ నిర్మాణం కూల్చివేత

లకారం చెరువు కాలువపై ఆక్రమణను కూల్చివేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, సెప్టెంబర్ 9 : ఖమ్మం నగరంలోని కవిరాజ్‌నగర్‌లో లకారం చెరువుకు వెళ్లే కాలువపై ఉన్న అక్రమ నిర్మాణాన్ని ఎన్నెస్పీ అధికారులు సోమవారం కూల్చివేశారు. కవిరాజ్‌నగర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్ వద్ద కాలువను ఆక్రమించి ఐస్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఎన్నెస్పీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు కాలువపై అక్రమ నిర్మాణంగా గుర్తించి సోమవారం కూల్చివేశారు. ఇటీవల భారీ వర్షాలకు కాలనీలో పెద్దఎత్తున నీరు నిలిచి కవిరాజ్ ప్రాంతంలోని ఇళ్లు మునిగిపోయాయి. దీంతో కాలువ ఆక్రమణను సమస్యగా గుర్తించిన అధికారులు జేసీబీ సహాయంతో కూల్చివేశారు. దీనిపై పరుచూరి నరేంద్రకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐస్ ఫ్యాక్టరీ యజమాని అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు ఖానాపురం సీఐ భానుప్రకాశ్ తెలిపారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ఖమ్మం, సెప్టెంబర్ 9 : తుమ్మల యుగంధర్ యువసేన తరపున మున్నేరు వరద బాధితులు సుమారు 12వేల మంది విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఖమ్మం నగరంలోని 28వ డివిజన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గజ్జల లక్ష్మి, వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆచూకీ లభించని వీరస్వామి మృతదేహం

చింతకాని, సెప్టెంబర్ 9: మండలంలోని జగన్నాధపురం గ్రామంలో చేపల వేటకు వెళ్లి మృతిచెందిన పిల్లి వీరస్వామి(59) మృతదేహం కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఆదివారం నుంచి చెరువులో గాలిస్తున్నా లభ్యం కాలేదు. సోమవారం ఖమ్మం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జీ గణేష్ తుమ్మలమ్మ చెరువు వద్దకు చేరుకొని ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు పలు సూచనలు చేశారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు ఆక్సిజన్ సిలిండర్లతో వెతికినా